క్లుప్తంగా

మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు


మాధవరెడ్డి దంపతులను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

నాయుడుపేటటౌన్: ఎన్‌డీసీసీబీ మాజీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి 60వ జన్మదినం, షష్టి పూర్తి సందర్భంగా శనివారం కేఎంఆర్ యువసేనకు చెందిన కలికి సుధీప్ రెడ్డి ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. రాత్రి కేఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద షష్టిపూర్తి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పార్టీ నేతలు కామిరెడ్డి సత్య నారాయణ రెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఆనం విజయ కుమార్ రెడ్డి, ఒట్టుకు కిషోర్ యాదవ్, కటకం జయరామయ్య, బైనా మల్లికార్జున రెడ్డి, ధనలక్ష్మీ, అనిల్ రెడ్డి తదితరులు మాధవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన బోధన

రాపూరు: ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన బోధన ఉంటుందని ఐసీడీఎస్ సీడీపీఓ సునందన అన్నారు. మండలంలోని నవాబుపేట, ఇందిరా కాలని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లులు, చిన్నారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మూడేళ్ల నిండిన చిన్నారులను విధిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక పాల్గొన్నారు.

విశ్రాంత ఎంఈఓకు సన్మానం


వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న అపస్మా సభ్యులు

వెంకటగిరిరూరల్: వెంకటగిరి ఎంఈఓగా విశిష్టసేవలు అందించి గత నెలలో విరమణ పొందిన ఎంఈఓ వెంకటేశ్వర్లుకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్య కమిటీ (అపస్మా) అధ్యక్షులు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని మదర్ అకాడమి పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు అవసరం

ఓజిలి: సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని ఏడీ గోవర్ధన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కురుగొండ గ్రామంలో లేగదూడల ప్రదర్శన శనివారం నిర్వహించారు. లేగ దూడలకు డీవార్మింగ్ మాత్రలు, క్యాల్షియం టానిక్‌లను రైతులకు అందించారు. లేగ దూడల రైతులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి విజయకృష్ణ పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు మొర

దొరవారిసత్రం: మండలంలోని పోలిరెడ్డిపాళెం, గొల్లపాళెం, సూరపుఅగ్రహారం, అక్కరపాక, కట్టువాలపల్లి తదితర గ్రామాల్లో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి హాజరైన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి స్థానికులు పలు సమస్యలను వివరించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తాగునీటి సమస్య, అంతర్గత రోడ్లు, వీధుల్లో సీసీ రోడ్లు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేయాలంటూ కోరారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం


దాతలు ఇచ్చిన బ్యాటరీ వాహనాలు

రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి ఊంజల్‌సేవ నిర్వహించారు.

బ్యాటరీ వాహనాల విరాళం

పెంచలకోన దేవస్థానానికి తిరుపతికి చెందిన టీటీడీ విశ్రాంతి ఉద్యోగి సుబ్రమణ్యం, సుశీల దంపతులు రెండు బ్యాటరీ వాహనాలు, విజయపురి కాలనీకి చెందిన జొన్న వెంకటయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జొన్న శ్రీకాంత్ రూ.2 లక్షలు నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందించినట్లు ఏసీ శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. దాతలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

చికెన్ ధరలు		27.7.2025
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు		
బ్రాయిలర్ లైవ్	:	134
లేయర్ లైవ్	:	112
బ్రాయిలర్ చికెన్	:	240
బ్రాయిలర్ స్కిన్‌లెస్	:	264
లేయర్ చికెన్	:	190

అవస్థల గృహాలు

- శిథిల భవనాల్లో వసతి గృహాలు
- అందని దుప్పట్లు – నేల మీదే పడకలు
- వాచ్‌మెన్‌లే వార్డెన్లు

గూడూరు నియోజకవర్గంలో మండలాలు -	5
బీసీ వసతి గృహాల సంఖ్య -	8
విద్యార్థుల సంఖ్య -	560
హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య -	374


గూడూరు బీసీ వసతి గృహంలో దుప్పట్లు లేకుండానే పడుకుని ఉన్న విద్యార్థులు

చిల్లకూరు: వసతి గృహాల విద్యార్థులు పడుతున్న ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. రాత్రి పూట దోమల బెడద, విద్యుత్ సరఫరా నిలిచిపోతే చీకట్లోనే బిక్కుబిక్కు మంటూ ఉండాల్సిన పరిస్థితి. ఈ అవస్థల గృహాలపై సాక్షి పరిశీలనలో బయట పడిన విషయాలు ఇవే.

గూడూరు నియోజకవర్గంలోని బీసీ వసతి గృహాలను సాక్షి బృందం సందర్శించడంతో విద్యార్థులు తాము పడుతున్న అగచాట్లను తెలియజేశారు. అయితే వీటిని ఎక్కడా చెప్పవద్దు సార్ చెబితే మమల్ని వార్డెన్‌లు చితకబాదుతారు అని భయంతో చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత బీసీ వసతి గృహాలను ఒక్క ఉన్నతాధికారి పర్యవేక్షించిన దాఖలాలు లేవు. దీంతో విద్యార్థులు శిథిల భవనాల్లోనే తలదాచుకుంటూ చదువులు కొనసాగిస్తున్నారు. రెండు నెలలుగా


చిట్టమూరులోని బీసీ వసతి గృహంలో అధ్వాన్నంగా ఉన్న మరుగుదొడ్లు

కాస్మొటిక్ చార్జీలు అందక పోవడంతో తల్లిదండ్రులే పిల్లలకు తలకు నూనె, సోప్‌లు, వాషింగ్ పౌడర్లు కొని ఇవ్వాల్సి వస్తుంది. పలు వసతి గృహాలలో సాయంత్రం పూట విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించే ట్యూటర్లు లేరు.

గూడూరు నియోజకవర్గంలోని చిట్టమూరులో ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన భవనం కావడంతో అది శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేక పోవడంతో ఆరు బయటకు వెళ్లాల్సి వస్తోంది.

కోట మండలం కొత్త పాళెం గ్రామంలో ఉన్న బీసీ వసతి గృహం పాత రేకుల ఇంటిలో నిర్వహిస్తున్నారు. దీని చుట్టూ ముళ్ల పొదలు ఉండడంతో రాత్రి పూట విషపురుగుల బెడదతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

చిల్లకూరు మండలం వరగలి గ్రామంలోని బీసీ వసతి గృహంలో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన పిల్లలే ఉన్నారు. దీంతో వారు వారంలో రెండు మూడు రోజులు మాత్రమే వచ్చి వెళుతుంటారు. ఇక్కడ పని చేసే వార్డెన్ కూడా దూరం నుంచి రావల్సి ఉండడంతో పర్యవేక్షణ మొత్తం వాచ్‌మన్ చూసుకుంటున్నారు.

వాకాడు మండలంలోని వసతి గృహంలో విద్యార్థులు నేల మీదే కూర్చుని భోజనం తింటున్నారు. అనంతరం అక్కడే చదువుకుంటున్నారు. దీనిపై బీసీ సంక్షేమ శాఖ అధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన బదిలీపై వెళుతూ గూడూరు సంక్షేమ అధికారికి బాధ్యతలు అప్పగించారని తెలిసింది. ఆయనున్న ఫోన్‌కు అందుబాటులోకి రాలేదు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి


ఆర్డీవో కిరణ్మయి

సూళ్లూరుపేట: రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆర్‌డీవో కిరణ్మయి పరిశ్రమల ప్రతినిధులకు సూచించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని శ్రీసిటీ, మాంబట్టు, మేనకూరు సెజ్‌ల్లోని పరిశ్రమల ప్రతినిధులతో శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా పరిశ్రమల ప్రతినిధుల ద్వారా పరిశ్రమల్లో ఎలాంటి భద్రతా నియమాలు పాటిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపునుంచి ఎలాంటి సహాయ సహకారాల్లో కావాలో కూడా అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఏమాత్రం అలసత్వం వహించవద్దని సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల ఇన్‌స్పెక్టర్ శివశంకర్ రెడ్డి, నాయుడుపేట డీఎస్పీ జీ చెంచుబాబు, సీఐ మురళీకృష్ణ, ఆర్డీవో కార్యాలయం ఏఓ రవికుమార్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

పర్యావరణ పరిరక్షణలో మడ అడవులు కీలకం


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఎస్‌ఎల్‌బీ శంకరశర్మ

సూళ్లూరుపేట: ప్రపంచ వ్యాప్తంగా తీర ప్రాంతాల పరిరక్షణకు, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మడ అడవులు ఎంతో కీలకమైనవని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌ఎల్‌బీ శంకరశర్మ అన్నారు. అంతర్జాతీయ మడ అడవుల సంరక్షణా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లోని జంతుశాస్త్ర, వృక్షశాస్త్ర విభాగాల వారి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. మడ అడవులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పీ విక్టోరియారాణి, ఐక్యూసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ వి రాజా మడ అడవుల ప్రాధాన్యతను వివరించారు. అడవుల సంరక్షణపై విద్యార్థులకు వకృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జంతుశాస్త్ర అధ్యాపకులు ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి మాతమ్మ తిరునాళ్లు

చిల్లకూరు: మండలంలోని కడివేడు గ్రామంలో వెలసిన మాతా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం నుంచి ఐదు రోజులపాటు తిరునాళ్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఆదివారం అమ్మవారికి మైలు ముగ్గు, పుట్టబంగారం, సోమవారం పోతురాజు ముగ్గు, దిష్టి, పోతురాజుకథ, మంగళవారం తప్పస్సు మాను, వనం కొరుకుడు, బుధవారం గొల్లబామ కథ, గౌరమ్మ ముగ్గు, గురువారం దిష్టి తీర్పు, అగ్ని గుండ ప్రవేశం, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

కార్గిల్ విజయ్‌దివస్ ర్యాలీ


ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో కార్గిల్ విజయ్‌దివస్ ర్యాలీ

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో శనివారం ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్‌దివస్ ర్యాలీ నిర్వహించారు.1999 కార్గిల్ యుద్ధంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఎన్‌సీసీ క్యాడెట్లు కళాశాల నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారులు మల్లికార్జున్‌రెడ్డి, మాధవయ్య పాల్గొన్నారు.

తీర ప్రాంత రక్షణలో మడ చెట్లు కీలకం

వాకాడు: సముద్ర తీర ప్రాంతంలోని గ్రామాలను విపత్తు నుంచి కాపాడేందుకు మడ చెట్లు కీలకమని చిల్లకూరు, గూడూరు మండలాల ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు పేర్కొన్నారు. మడ చెట్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని వాలమేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మడ చెట్లపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

భూముల కోసం గిరిజనుల ధర్నా


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గిరిజనులు

సైదాపురం: తాము సాగు చేసుకుంటున్న భూముల కోసం గిరిజనులు ఆందోళనకు దిగారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న నిమ్మ తోటలను తొలగించే కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు పోలీస్ సమక్షంలో శనివారం చేపట్టారు. దీంతో ప్రతిఘటించిన గిరిజన నేతలు ఆందోళనకు దిగారు. కొంత సేపు గిరిజనులు, పోలీసులు, రెవెన్యూ అధికారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం మండల కేంద్రంలోని సైదాపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వందలాది మంది గిరిజనులతో పాటు నేతలు ఆందోళనకు దిగారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు పెంచలయ్య గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సీఐలు వేమారెడ్డి, నరసయ్య, తహసీల్దార్ సుభద్రతో గిరిజనుల సమస్యపై చర్చించారు.తిరుపతి జిల్లా అధ్యక్షులు చెంచు మల్లికార్జున, మహిళ అధ్యక్షురాలు చెంబేటి ఉష, మాజీ డీవీఎంసీ సభ్యులు కొప్పాల రఘు, సుదర్శన్, అడివయ్య, చెంగల్‌రావు, రేవతి, కల్పన, నేతలు మల్లి, నాగరాజు, రమేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఏకోలు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

పరిహారం అందించాలని రైతుల ఆందోళన


నిరసన తెలుపుతున్న రైతులు

చిల్లకూరు: వరి సాగు చేస్తున్న సమయంలో అధికారులు వచ్చి అడగడంతో భూములు అప్పగించామని, ఇప్పటి వరకు పరిహారం అందించలేదని కోట మండలం కొత్త పాళెం రైతులు గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళనకు దిగారు. రైతులు మాట్లాడుతూ వరి సాగు చేసిన సమయంలో అధికారులు వచ్చి భూమి స్వాధీనం చేసుకుంటున్నట్లు చెప్పారన్నారు. దీంతో పంట చేతికి వచ్చిన తరువాత భూమిని అప్పగిస్తామని చెప్పగా, పంటకూ పరిహారం ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. అయితే పంటకు మాత్రం పరిహారం ఇచ్చి, భూమికి పరిహారం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. త్వరగా పరిహారం అందించేలా అధికారులు చొరవ చూపి పేద రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

తెలుగుగంగ ఏఈ మృతికి సంతాపం

కోట: మండలంలోని వెంకన్నపాళెం గ్రామానికి చెందిన పనబాక రాజశేఖర్(52) శనివారం మృతి చెందారు. తెలుగుగంగ ఏఈగా పనిచేస్తున్న ఆయన అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని సందర్శించిన పనబాక క్రిష్ణయ్య, పనబాక లక్ష్మి దంపతులు నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

భక్తి శ్రద్ధలతో నిషాన్

గూడూరురూరల్: పట్టణంలోని హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా దర్గాలో శనివారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో నిషాన్ కార్యక్రమం నిర్వహించారు. దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేనీ రహంతుల్లా అల్లై దర్గా నుంచి నిషాన్ జెండాను హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా దర్గా వద్దకు తీసుకువచ్చి ప్రార్థనలు చేశారు.

బాబు మోసాలు ఇంటింటికీ వివరిద్దాం



సభలో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

కలువాయి(సైదాపురం): చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలను ఇంటింటికీ వెళ్లి వివరిద్దామని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలోనే మేనిఫెస్టోలో 90 శాతం హామీలను నెరవేర్చారన్నారు. ఎన్నికల వేళ సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీలిచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 14 నెలలైనా వాటిని అమలు చేయ లేదన్నారు. ఈ వంచనను ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు చేసిన మోసాలను వివరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు అనిల్ కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ పెంచల నరసారెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యులు రఫీ, సర్పంచ్ పెంచలమ్మ, నేతలు కృష్ణయ్య, కార్తీక్, జయ పాల్గొన్నారు.

బెదిరిస్తే.. ఎవరూ భయపడరు

వాకాడు: కూటమి నాయకులు ప్రెస్‌మీట్‌లు పెట్టి బెదిరిస్తే, ఇక్కడెవరూ భయపడరని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కొడవలూరు దామోదర్‌రెడ్డి బదులిచ్చారు. ఆయన శనివారం జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణతోపాటు మీడియాతో మాట్లాడారు. ప్రెస్ మీట్‌ల ద్వారా వైఎస్సార్‌సీపీ నేతలను నీచమైన భాషతో విమర్శించడం సంస్కారం కాదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులోకి దూకే వాళ్ల నోటిని అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

కలాం సేవలు స్ఫూర్తిదాయకం

గూడూరురూరల్: భారత రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని ఏడో అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ అన్నారు. కలాం వర్ధంతి సందర్భంగా అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కోర్టు ప్రాంగణంలో నాల్గవ తరగతి ఉద్యోగులకు చీరలు పంపిణీ చేశారు.

ప్రమాదాలు దాటించి బడికి పంపలేము


అయ్యపాళెం ప్రాథమిక పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

దొరవారిసత్రం: పిల్లలను ప్రమాదాలను దాటించి లింగంపాడు ప్రాథమిక పాఠశాలకు పంపలేమంటూ తల్లిదండ్రులు అయ్యపాళెం పాఠశాల వద్ద శనివారం నిరసనకు దిగారు. మండలంలోని అయ్యపాళెం పాఠశాలలోని 3, 4, 5 తరగతులను 4 కిలోమీటర్ల దూరంలోని లింగంపాడు పాఠశాలలో విలీనం చేయడం వల్ల పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సమస్యపై జిల్లా స్థాయి అధికారులు స్పందించకపోవడం అన్యాయమని పిల్లల తల్లిదండ్రులు వాపోయారు.

అడవిని వదలి చెరువును చెరపట్టి..



చెరువులో మట్టి ఎత్తడంతో పడిన గుంతలు, చెరువులో దింపిన హిటాచీలు, టిప్పర్లు

చిట్టమూరు: మండలంలో కూటమి నేతలు బరితెగించి అక్రమంగా మట్టిని గ్రావెల్ తవ్వి సాగరమాల రోడ్డు పనులకు సాకుగా చూపి నాయుడుపేటకు తరలించి సొమ్ముచేసుకుంటున్నారు. మండలంలోని ఎల్లసిరి చెరువులో శనివారం హిటాచీలు పెట్టి మట్టిని టిప్పర్లకు పోసి మట్టి తరలించడం ప్రారంభించారు. రెండు నెలలుగా యాకసిరి రెవెన్యూ అటవీ భూమిలో మట్టిని తరలిస్తుండగా, కోర్టు ఆదేశాల మేరకు తహసీల్దార్ అటవీ భూములను పరిశీలించి, ఎర్రమట్టి తవ్వకాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే అక్రమార్కులు రూటు మార్చారు. మండల పరిధిలోని ఎల్లసిరి చెరువులో మట్టి తవ్వకాలకు పూనుకున్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న హిటాచీలు, టిప్పర్లు ఎల్లసిరి చెరువులోకి దింపారు. దీంతో చెరువు ఎగువ భాగంలో గుంతలు కొట్టి మట్టిని తోలేయడం వల్ల సాగునీరు చెరువు తూముల వద్దకు నీరు రావడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ ఘనీని వివరణ కోరగా చెరువులో మట్టిని తోలుకునేందుకు అనుమతులు ఇవ్వలేదని పేర్కొన్నారు.

క్లుప్తంగా

మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు


మాధవరెడ్డి దంపతులను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

నాయుడుపేటటౌన్: ఎన్‌డీసీసీబీ మాజీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి 60వ జన్మదినం, షష్టి పూర్తి సందర్భంగా శనివారం కేఎంఆర్ యువసేనకు చెందిన కలికి సుధీప్ రెడ్డి ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. రాత్రి కేఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద షష్టిపూర్తి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పార్టీ నేతలు కామిరెడ్డి సత్య నారాయణ రెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఆనం విజయ కుమార్ రెడ్డి, ఒట్టుకు కిషోర్ యాదవ్, కటకం జయరామయ్య, బైనా మల్లికార్జున రెడ్డి, ధనలక్ష్మీ, అనిల్ రెడ్డి తదితరులు మాధవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన బోధన

రాపూరు: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన బోధన ఉంటుందని ఐసీడీఎస్ సీడీపీఓ సునందన అన్నారు. మండలంలోని నవాబుపేట, ఇందిరా కాలని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లులు, చిన్నారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మూడేళ్లు నిండిన చిన్నారులను విధిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక పాల్గొన్నారు.

విశ్రాంత ఎంఈఓకు సన్మానం


వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న అపస్మా సభ్యులు

వెంకటగిరిరూరల్: వెంకటగిరి ఎంఈఓగా విశిష్టసేవలు అందించి గత నెలలో విరమణ పొందిన ఎంఈఓ వెంకటేశ్వర్లకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్య కమిటీ (అపస్మా) అధ్యక్షులు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని మదర్ అకాడమి పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు అవసరం

ఓజిలి: సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని ఏడీ గోవర్ధన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కురుగొండ గ్రామంలో లేగదూడల ప్రదర్శన శనివారం నిర్వహించారు. లేగ దూడలకు డీవార్మింగ్ మాత్రలు, క్యాల్షియం టానిక్‌లను రైతులకు అందించారు. లేగ దూడల రైతులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి విజయకృష్ణ పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు మొర

దొరవారిసత్రం: మండలంలోని పోలిరెడ్డిపాళెం, గొల్లపాళెం, సూరపుఅగ్రహారం, అక్కరపాక, కట్టువాలపల్లి తదితర గ్రామాల్లో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి హాజరైన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి స్థానికులు పలు సమస్యలను వివరించి తమ గోడు వెల్లబోసుకున్నారు. తాగు నీటి సమస్య, అంతర్గత రోడ్లు, వీధుల్లో సీసీ రోడ్లు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేయాలంటూ కోరారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం


దాతలు ఇచ్చిన బ్యాటరీ వాహనాలు

రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి ఊంజల్‌సేవ నిర్వహించారు.

బ్యాటరీ వాహనాల విరాళం

పెంచలకోన దేవస్థానానికి తిరుపతికి చెందిన టీటీడీ విశ్రాంతి ఉద్యోగి సుబ్రమణ్యం, సుశీల దంపతులు రెండు బ్యాటరీ వాహనాలు, విజయపురి కాలనీకి చెందిన జొన్న వెంకటయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జొన్న శ్రీకాంత్ రూ.2 లక్షలు నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందించినట్లు ఏసీ శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. దాతలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

చికెన్ ధరలు		27.7.2025
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు		
బ్రాయిలర్ లైవ్	:	134
లేయర్ లైవ్	:	112
బ్రాయిలర్ చికెన్	:	240
బ్రాయిలర్ స్కిన్‌లెస్	:	264
లేయర్ చికెన్	:	190

అవస్థల గృహాలు

- శిథిల భవనాల్లో వసతి గృహాలు
- అందని దుప్పట్లు – నేల మీదే పడకలు
- వాచ్‌మెన్‌లే వార్డెన్లు

గూడూరు నియోజకవర్గంలో మండలాలు -	5
బీసీ వసతి గృహాల సంఖ్య -	8
విద్యార్థుల సంఖ్య -	560
హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య -	374

చిల్లకూరు: వసతి గృహాల విద్యార్థులు పడుతున్న ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. రాత్రి పూట దోమల బెడద, విద్యుత్ సరఫరా నిలిచిపోతే చీకట్లోనే బిక్కు బిక్కు మంటూ ఉండాల్సిన పరిస్థితి. ఈ అవస్థల గృహాలపై సాక్షి పరిశీలనలో బయట పడిన విషయాలు ఇవే.

గూడూరు నియోజకవర్గంలోని బీసీ వసతి గృహాలను సాక్షి బృందం సందర్శించడంతో విద్యార్థులు తాము పడుతున్న అగచాట్లను తెలియజేశారు. అయితే వీటిని ఎక్కడా చెప్పవద్దు సార్ చెబితే మమల్ని వార్డెన్‌లు చితకబాదుతారు అని భయంతో చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత బీసీ వసతి గృహాలను ఒక్క ఉన్నతాధికారి పర్యవేక్షించిన దాఖలాలు లేవు. దీంతో విద్యార్థులు శిథిల భవనాల్లోనే తలదాచుకుంటూ చదువులు కొనసాగిస్తున్నారు. రెండు నెలలుగా


చిట్టమూరులోని బీసీ వసతి గృహంలో అధ్వాన్నంగా ఉన్న మరుగుదొడ్లు

కాస్మోటిక్ చార్జీలు అందక పోవడంతో తల్లిదండ్రులే పిల్లలకు తలకు నూనె, సోప్‌లు, వాషింగ్ పౌడర్లు కొని ఇవ్వాల్సి వస్తుంది. పలు వసతి గృహాలలో సాయంత్రం పూట విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించే ట్యూటర్లు లేరు.


గూడూరు బీసీ వసతి గృహంలో దుప్పట్లు లేకుండానే పడుకుని ఉన్న విద్యార్థులు

గూడూరు నియోజకవర్గంలోని చిట్టమూరులో ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన భవనం కావడంతో అది శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేక పోవడంతో ఆరు బయటకు వెళ్లాల్సి వస్తోంది. కోట మండలం కొత్త పాళెం గ్రామంలో ఉన్న బీసీ వసతి గృహం పాత రేకుల ఇంటిలో నిర్వహిస్తున్నారు. దీని చుట్టూ ముళ్ల పొదలు ఉండడంతో రాత్రి పూట విషపురుగుల బెడదతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

చిల్లకూరు మండలం వరగలి గ్రామంలోని బీసీ వసతి గృహంలో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన పిల్లలే ఉన్నారు. దీంతో వారు వారంలో రెండు మూడు రోజులు మాత్రమే వచ్చి వెళుతుంటారు. ఇక్కడ పని చేసే వార్డెన్ కూడా దూరం నుంచి రావల్సి ఉండడంతో పర్యవేక్షణ మొత్తం వాచ్‌మన్ చూసుకుంటున్నారు.

వాకాడు మండలంలోని వసతి గృహంలో విద్యార్థులు నేల మీదే కూర్చుని భోజనం తింటున్నారు. అనంతరం అక్కడే చదువుకుంటున్నారు. దీనిపై బీసీ సంక్షేమ శాఖ అధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన బదిలీపై వెళుతూ గూడూరు సంక్షేమ అధికారికి బాధ్యతలు అప్పగించారని తెలిసింది. ఆయనున్న ఫోన్‌కు అందుబాటులోకి రాలేదు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి


ఆర్డీవో కిరణ్మయి

సూళ్లూరుపేట: రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆర్డీవో కిరణ్మయి పరిశ్రమల ప్రతినిధులకు సూచించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని శ్రీసిటీ, మాంబట్టు, మేనకూరు సెజ్‌ల్లోని పరిశ్రమల ప్రతినిధులతో శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా పరిశ్రమల ప్రతినిధుల ద్వారా పరిశ్రమల్లో ఎలాంటి భద్రతా నియమాలు పాటిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపునుంచి ఎలాంటి సహాయ సహకారాల్లో కావాలో కూడా అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఏమాత్రం అలసత్వం వహించవద్దని సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల ఇన్‌స్పెక్టర్ శివశంకర్ రెడ్డి, నాయుడుపేట డీఎస్పీ జీ చెంచుబాబు, సీఐ మురళీకృష్ణ, ఆర్డీవో కార్యాలయం ఏఓ రవికుమార్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

పర్యావరణ పరిరక్షణలో మడ అడవులు కీలకం


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఎస్ఎల్‌బీ శంకరశర్మ

సూళ్లూరుపేట: ప్రపంచ వ్యాప్తంగా తీర ప్రాంతాల పరిరక్షణకు, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మడ అడవులు ఎంతో కీలకమైనవని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎల్‌బీ శంకరశర్మ అన్నారు. అంతర్జాతీయ మడ అడవుల సంరక్షణా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లోని జంతుశాస్త్ర, వృక్షశాస్త్ర విభాగాల వారి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. మడ అడవులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పీ విక్టోరియారాణి, ఐక్యూసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ వి రాజా మడ అడవుల ప్రాధాన్యతను వివరించారు. అడవుల సంరక్షణపై విద్యార్థులకు వకృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జంతుశాస్త్ర అధ్యాపకులు ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి మాతమ్మ తిరునాళ్లు

చిల్లకూరు: మండలంలోని కడివేడు గ్రామంలో వెలసిన మాతా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం నుంచి ఐదు రోజులపాటు తిరునాళ్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఆదివారం అమ్మవారికి మైలు ముగ్గు, పుట్టబంగారం, సోమవారం పోతురాజు ముగ్గు, దిష్టి, పోతురాజుకథ, మంగళవారం తప్పస్సు మాను, వనం కొరుకుడు, బుధవారం గొల్లబామ కథ, గౌరమ్మ ముగ్గు, గురువారం దిష్టి తీర్పు, అగ్నిగుండ ప్రవేశం, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

కార్గిల్ విజయ్‌దివస్ ర్యాలీ


ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో కార్గిల్ విజయ్‌దివస్ ర్యాలీ

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో శనివారం ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్‌దివస్ ర్యాలీ నిర్వహించారు.1999 కార్గిల్ యుద్ధంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఎన్‌సీసీ క్యాడెట్లు కళాశాల నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారులు మల్లికార్జున్‌రెడ్డి, మాధవయ్య పాల్గొన్నారు.

తీర ప్రాంత రక్షణలో మడ చెట్లు కీలకం

వాకాడు: సముద్ర తీర ప్రాంతంలోని గ్రామాలను విపత్తు నుంచి కాపాడేందుకు మడ చెట్లు కీలకమని చిల్లకూరు, గూడూరు మండలాల ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు పేర్కొన్నారు. మడ చెట్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని వాలమేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మడ చెట్లపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

భూముల కోసం గిరిజనుల ధర్నా


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గిరిజనులు

సైదాపురం: తాము సాగు చేసుకుంటున్న భూముల కోసం గిరిజనులు ఆందోళనకు దిగారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న నిమ్మ తోటలను తొలగించే కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు పోలీస్ సమక్షంలో శనివారం చేపట్టారు. దీంతో ప్రతిఘటించిన గిరిజన నేతలు ఆందోళనకు దిగారు. కొంత సేపు గిరిజనులు, పోలీసులు, రెవెన్యూ అధికారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం మండల కేంద్రంలోని సైదాపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వందలాది మంది గిరిజనులతో పాటు నేతలు ఆందోళనకు దిగారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు పెంచలయ్య గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సీఐలు వేమారెడ్డి, నరసయ్య, తహసీల్దార్ సుభద్రతో గిరిజనుల సమస్యపై చర్చించారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు చెంచు మల్లికార్జున, మహిళ అధ్యక్షురాలు చెంబేటి ఉష, మాజీ డీవీఎంసీ సభ్యులు కొప్పాల రఘు, సుదర్శన్, అడివయ్య, చెంగల్‌రావు, రేవతి, కల్పన, నేతలు మల్లి, నాగరాజు, రమేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఏకోలు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

పరిహారం అందించాలని రైతుల ఆందోళన


నిరసన తెలుపుతున్న రైతులు

చిల్లకూరు: వరి సాగు చేస్తున్న సమయంలో అధికారులు వచ్చి అడగడంతో భూములు అప్పగించామని, ఇప్పటి వరకు పరిహారం అందించలేదని కోట మండలం కొత్త పాళెం రైతులు గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళనకు దిగారు. రైతులు మాట్లాడుతూ వరి సాగు చేసిన సమయంలో అధికారులు వచ్చి భూమి స్వాధీనం చేసుకుంటున్నట్లు చెప్పారన్నారు. దీంతో పంట చేతికి వచ్చిన తరువాత భూమిని అప్పగిస్తామని చెప్పగా, పంటకూ పరిహారం ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. అయితే పంటకు మాత్రం పరిహారం ఇచ్చి, భూమికి పరిహారం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. త్వరగా పరిహారం అందించేలా అధికారులు చొరవ చూపి పేద రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

తెలుగుగంగ ఏఈ మృతికి సంతాపం

కోట: మండలంలోని వెంకన్నపాళెం గ్రామానికి చెందిన పనబాక రాజశేఖర్(52) శనివారం మృతి చెందారు. తెలుగుగంగ ఏఈగా పనిచేస్తున్న ఆయన అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని సందర్శించిన పనబాక క్రిష్ణయ్య, పనబాక లక్ష్మి దంపతులు నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

భక్తి శ్రద్ధలతో నిషాన్

గూడూరురూరల్: పట్టణంలోని హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా దర్గాలో శనివారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో నిషాన్ కార్యక్రమం నిర్వహించారు. దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో హజరత్ సయ్యద్ హాషీమ్ హుస్సేనీ రహంతుల్లా అలై దర్గా నుంచి నిషాన్ జెండాను హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా దర్గా వద్దకు తీసుకువచ్చి ప్రార్థనలు చేశారు.

బాబు మోసాలు ఇంటింటికీ వివరిద్దాం



సభలో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

కలువాయి(సైదాపురం): చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలను ఇంటింటికీ వెళ్లి వివరిద్దామని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలోనే మేనిఫెస్టోలో 90 శాతం హామీలను నెరవేర్చారన్నారు. ఎన్నికల వేళ సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీలిచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 14 నెలలైనా వాటిని అమలు చేయ లేదన్నారు. ఈ వంచనను ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు చేసిన మోసాలను వివరిచాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు అనిల్ కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ పెంచల నరసారెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యులు రఫీ, సర్పంచ్ పెంచలమ్మ, నేతలు కృష్ణయ్య, కార్తీక్, జయ పాల్గొన్నారు.

బెదిరిస్తే.. ఎవరూ భయపడరు

వాకాడు: కూటమి నాయకులు ప్రెస్‌మీట్‌లు పెట్టి బెదిరిస్తే, ఇక్కడెవరూ భయపడరని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కొడవలూరు దామోదర్‌రెడ్డి బదులిచ్చారు. ఆయన శనివారం జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణతోపాటు మీడియాతో మాట్లాడారు. ప్రెస్ మీట్‌ల ద్వారా వైఎస్సార్‌సీపీ నేతలను నీచమైన భాషతో విమర్శించడం సంస్కారం కాదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులోకి దూకే వాళ్లు నోటిని అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

కలాం సేవలు స్ఫూర్తిదాయకం

గూడూరురూరల్: భారత రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని ఏడో అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ అన్నారు. కలాం వర్ధంతి సందర్భంగా అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కోర్టు ప్రాంగణంలో నాల్గవ తరగతి ఉద్యోగులకు చీరలు పంపిణీ చేశారు.

ప్రమాదాలు దాటించి బడికి పంపలేము


అయ్యపాళెం ప్రాథమిక పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

దొరవారిసత్రం: పిల్లలను ప్రమాదాలను దాటించి లింగంపాడు ప్రాథమిక పాఠశాలకు పంపలేమంటూ తల్లిదండ్రులు అయ్యపాళెం పాఠశాల వద్ద శనివారం నిరసనకు దిగారు. మండలంలోని అయ్యపాళెం పాఠశాలలోని 3, 4, 5 తరగతులను 4 కిలోమీటర్ల దూరంలోని లింగంపాడు పాఠశాలలో విలీనం చేయడం వల్ల పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సమస్యపై జిల్లా స్థాయి అధికారులు స్పందించకపోవడం అన్యాయమని పిల్లల తల్లిదండ్రులు వాపోయారు.

అడవిని వదలి చెరువును చెరపట్టి..



చెరువులో మట్టి ఎత్తడంతో పడిన గుంతలు, చెరువులో దింపిన హిటాచీలు, టిప్పర్లు

చిట్టమూరు: మండలంలో కూటమి నేతలు బరితెగించి అక్రమంగా మట్టిని గ్రావెల్ తవ్వి సాగరమాల రోడ్డు పనులకు సాకుగా చూపి నాయుడుపేటకు తరలించి సొమ్ముచేసుకుంటున్నారు. మండలంలోని ఎల్లసిరి చెరువులో శనివారం హిటాచీలు పెట్టి మట్టిని టిప్పర్లకు పోసి మట్టి తరలించడం ప్రారంభించారు. రెండు నెలలుగా యాకసిరి రెవెన్యూ అటవీ భూమిలో మట్టిని తరలిస్తుండగా, కోర్టు ఆదేశాల మేరకు తహసీల్దార్ అటవీ భూములను పరిశీలించి, ఎర్రమట్టి తవ్వకాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే అక్రమార్కులు రూటు మార్చారు. మండల పరిధిలోని ఎల్లసిరి చెరువులో మట్టి తవ్వకాలకు పూనుకున్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న హిటాచీలు, టిప్పర్లు ఎల్లసిరి చెరువులోకి దింపారు. దీంతో చెరువు ఎగువ భాగంలో గుంతలు కొట్టి మట్టిని తోలేయడం వల్ల సాగునీరు చెరువు తూముల వద్దకు నీరు రావడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ ఘనీని వివరణ కోరగా చెరువులో మట్టిని తోలుకునేందుకు అనుమతులు ఇవ్వలేదని పేర్కొన్నారు.